బుధవారం 20 నవంబర్ 2024

ఈ-పేపర్ తెలుగు డైలీ

# ఇయ్యాలి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

## అధికారులు తప్పు చేసినట్లు తేలితే కఠిన చర్యలు



హైడ్రా కమిషనర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19:అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. శంభునికుంట, వెంకరమణ కాలనీ, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాలను పరిశీలించిన రంగనాథ్ అక్కడి స్థానికులతో మాట్లాడారు. స్థానికంగా భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికులు కమిషనర్? రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు తమకు అందాయని తెలిపారు. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడం వల్ల ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తామన్నారు. సర్వే రిపోర్ట్? ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి 3 నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తామన్నారు.





హాట్ టచ్చింగ్ సీన్...
తండ్రిని ఆరేండ్ల తర్వాత చూసి భావోద్వేగానికి గురైన కూతుళ్లు... 2లో



పెరుగుతున్న చలి తీవ్రత..
పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు 2లో



ఈ నెల 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. 24న ఆల్ పార్టీ మీటింగ్.. 3లో



మరోసారి ట్రెండింగ్‌లోకి మెలోడీ మూమెంట్.. 3లో

## కేసీఆర్ అనే మొక్కను ఇక తెలంగాణ గడ్డపై మొలవనివ్వ



# ఓరుగల్లు గడ్డపై సీఎం రేవంత్ రెడ్డి శపథం..!


ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, నవంబర్ 19: ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని తెలంగాణ ప్రభుత్వం కంకణం కట్టుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నేడు ఉక్కు మహిళ ఇందిరమ్మ 107వ జయంతి సందర్భంగా వారికి నివాళులు, ఈ కార్యక్రమం మా ఆడబిడ్డలకు అంకితం చేశారు. వరంగల్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అనే మొక్కను మళ్లీ మొలకెత్తనివ్వం, రాసి పెట్టుకోండి, కేసీఆర్ కాస్కో అంటూ సవాల్ విసిరారు. నీ కష్టం ఏందో.. నీ బాధ ఏందో అసెంబ్లీకి రా.. చర్చ పెడదాం అన్నారు. ప్రజల్లోకి వచ్చి మాట్లాడు కేసీఆర్. నువ్వు చెప్పింది మంచి విషయాలు అయితే సరిచేసుకుంటాం. ప్రజలకు మెరుగైన పాలన అందిస్తాం. ఆయన బయటకు రాడట కానీ ఇద్దరు చిల్లర గాళ్లను రోడ్డుపైకి వదిలిండు అంటూ రేవంత్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

### పాలకుర్తి గడ్డపై రాక్షసుడ్ని ఓడించింది ఆడబిడ్డే..

ఫామ్ హౌస్ లో పడుకుంటే కేసీఆర్ గురించి తెలువదనుకోకు. నాకు ముందు తెలుసు.. వెనక తెలుసు. ఈ ఆడబిడ్డలు ఆశీర్వదించడం వల్లే ఇవాళ ఈ స్థానంలో ఉన్నాను. ఓరుగల్లు ఆడబిడ్డ (కొండా సురేఖ)కు మంత్రివర్గంలో ప్రముఖ స్థానం కల్పించాం. పాలకుర్తిలో ఒక రాక్షసుడిని ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసింది ఆడబిడ్డనే. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా మహిళా అధికారి ఉన్నారు. ఇది ఆడబిడ్డల ప్రభుత్వం అని గర్వంగా చెప్పుకుంటాం. టాటా బిర్లాలను తలదన్నేల ఆడబిడ్డలను వ్యాపారస్తులుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చిదిద్దబోతోంది.'మేం చేసిన పనులకు కాంగ్రెస్ వచ్చి కొబ్బరికాయ కొడుతున్నారని ఒకాయన అంటుండు. పదేళ్లుగా కాళోజీ కళాక్షేత్రం పూర్తి చేయనప్పుడే మీ బుద్ధి బయటపడింది. మీరు చేయలేదు కాబట్టే.. మేం పూర్తి చేసాం. వరంగల్ గడ్డపై రైతు డిక్లరేషన్ తో తెలంగాణలో కాంగ్రెస్ రూపురేఖలు మారాయి. ఓరుగల్లులో మొదలైన పోరాటంతో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాం. కానీ పనిచేసే వారి కాళ్లల్లో కట్టెలు పెడితే వచ్చేసారి మీకు డిపాజిట్లు కూడా దక్కవు అని రేవంత్ రెడ్డి అన్నారు.

### హైదరాబాద్ కు ధీటుగా వరంగల్ అభివృద్ధి

వరంగల్ ను హైదరాబాద్ కు ధీటుగా తీర్చి దిద్దాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. చారిత్రాత్మక వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాం. అందుకే వరంగల్ అభివృద్ధికి దాదాపు రూ.6 వేల కోట్లు కేటాయించాం. వరంగల్ లో అభివృద్ధి జరిగితే సగం తెలంగాణ అభివృద్ధి జరిగినట్లే. వరగంల్ ను అభివృద్ధి చేసే వరకు నిద్రపోయేది లేదు. బీఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలు చేయొచ్చు.. కానీ మీ కుట్రలు గుర్తుపట్టి ఊచలు లెక్కబెట్టిస్తామంటూ మాజీ సీఎం కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.



## కాళోజి కళాక్షేత్రం భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, నవంబర్ 19: వరంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా ఆయన కాళోజి కళాక్షేత్రం భవనాన్ని ప్రారంభించారు. అంతేకాకుండా.. కాళోజీ కళాక్షేత్రంలో కాళోజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కళాక్షేత్రంలోని గ్యాలరీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఇదేకాకుండా.. డిజిటల్ పద్ధతిలో వరంగల్‌లో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి.

### 10 నెలల్లో తెలంగాణలో ఏం జరిగిందంటే..

తెలంగాణ ప్రజలు ఏదో కోల్పోయారో తెలుసుకున్నారని కేసీఆర్ మాట్లాడుతుండు. కానీ 10 నెలల్లో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛను పొందారు. కేవలం అదానీ, అంబానీ లకే పరిమితమైన సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు చేసే స్థాయికి రాష్ట్ర మహిళలు ఎదుగుతున్నారు. కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం పొందారు. రూ.500లకే ఆడబిడ్డలకు గ్యాస్ సిలిండర్, దేశంలో ఎక్కడైనా ఇలా అందిస్తున్నారా? అర్హులైన ప్రతీ పేద కుటుంబం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కేసీఆర్ తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చాలనుకున్నారు. మీరు ఫాం హౌస్ లోనే ఉండటం మంచిది. మీకు కావలసినవి అక్కడికే పంపిస్తా. మీ ఇంట్లో నలుగురు ఉద్యోగం కోల్పోయారు.. ఇందిరమ్మ ప్రభుత్వంలో 10 నెలల్లో 50వేల ఉద్యోగాలు భర్తీ చేసి చూపించాం. భద్రకాళీ, సమ్మక్క సారక్క అమ్మవార్ల సాక్షిగా చెప్పాం. 22 లక్షల రైతు కుటుంబాలకు రూ.18వేల కోట్లు రుణమాఫీ చేశాం. మిగిలిన అందరికీ రుణమాఫీ చేసే బాధ్యత మాది. కనీసం మీకు మమ్మల్ని అభినందించే మనసు లేదు కానీ.. శాపనార్థాలు పెడుతుండ్రు అని కేసీఆర్ తీరుపై రేవంత్ రెడ్డి మండిపడ్డారు. వరి వేసుకుంటే ఉరే అని చెప్పిన కేసీఆర్ తెలంగాణలో ఎక్కడా లేని విధంగా రైతులు 66 లక్షల 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతులు పండించారు. దేశంలో ఎక్కడా ఈ స్థాయిలో వరి ధాన్యం పండిచలేదు అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.



## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జీవో రద్దు - కానీ వారికి మినహాయింపు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19: కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడానికి తీసుకొచ్చిన సెక్షన్ 10%ూ% ను హైకోర్టు కొట్టేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న చట్టానికి సవరణ తెస్తూ గత ప్రభుత్వం సెక్షన్ 10%ూ% తీసుకొచ్చింది. దీని ద్వారా కాంట్రాక్టు ఉద్యోగులను, క్రమబద్ధీకరించడం చట్ట విరుద్ధమని హైకోర్టు తీర్పు వెలువరించింది. అయితే ఈ సెక్షన్ ద్వారా ఇప్పటికే క్రమబద్ధీకరించిన ఉద్యోగులను మాత్రం తొలగించొద్దని మంగళవారం హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి భర్తీ చేసే ప్రభుత్వ ఉద్యోగాలన్నీ చట్ట ప్రకారం చేపట్టాలని.. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడం ద్వారా కాదని హైకోర్టు పేర్కొంది.గత ప్రభుత్వంలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రభుత్వం తీసుకొచ్చిన సెక్షన్ 10ఏ సవరణ ద్వారా పలు విభాగాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని పిటీషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ఇది నిబంధనలకు విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టు తీర్పులు సైతం ఇదే విషయాలను వెల్లడిస్తున్నాయని వాదించారు. ఎంతో మంది విద్యార్థులు పీహెచ్‌డీలు చేసి నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని.. కానీ గత 20ఏళ్లుగా లెక్చరర్ల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడలేదని తెలిపారు.



హరీశ్ రావు

## రేవంత్ రెడ్డి వారినే తొక్కుకుంటూ సీఎం పదవిలోకి వచ్చారు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19:తాను తొక్కుకుంటూ ముఖ్యమంత్రి స్థాయికి వచ్చానని రేవంత్ రెడ్డి చెబుతున్నారని, కానీ ఆయన పదవిలోకి వచ్చేందుకు తొక్కింది కాంగ్రెస్ నాయకులనే అని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయన నోటి నుంచి బూతులు తప్ప నీతులు రావడం లేదని విమర్శించారు. హన్మకొండ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, కేసీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలపై హరీశ్ రావు స్పందించారు. చేసింది చెప్పుకోవడానికి ఏమీ లేక హన్మకొండ సభలో పిచ్చి మాటలు మాట్లాడారన్నారు. ఈ ప్రభుత్వం చేసిన ఘోరాలను ప్రజలు మరిచిపోలేరన్నారు. కేసీఆర్ నామస్మరణ చేసినంత మాత్రాన రేవంత్ రెడ్డి పాపం పోదన్నారు. షార్ట్ కట్‌లో అధికారంలోకి వచ్చి ఇప్పుడు ప్రజలను కూడా తొక్కేస్తున్నాడని విమర్శించారు. రేవంత్ రెడ్డి దుర్భాషను ప్రజల విచక్షణకే వదిలేస్తున్నామని వ్యాఖ్యానించారు.



### రేపు హైదరాబాద్ కు జస్టిస్ పీసీ ఘోష్

## కేసీఆర్ ను విచారణకు పిలిచే అవకాశం..?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19:కాళేశ్వరం ప్రాజెక్ట్ లో అవినీతి ఆరోపణలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ ఆరోపణలకు సంబంధించి ఇప్పటి వరకు అధికారులను విచారించిన కమిషన్.. ఈ నెలాఖరున మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ను విచారించనున్నట్లు తెలుస్తోంది. ప్రాజెక్టు పనుల్లో అవకతవకలపై విచారణ జరిపేందుకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రేపు 21 న మరోసారి హైదరాబాద్ కు చేరుకోనుంది. వచ్చే నెల 5 వరకు ఇక్కడే ఉండి పలువురిని విచారించాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.ఇందులో భాగంగానే మాజీ సీఎం కేసీఆర్ తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావును విచారణకు పిలవనున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా? అనేది సందేహాస్పదంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టులో తొలుత పనిచేసిన అధికారులు.. మాజీ సీఎస్ లు ఎస్కే జోషి, సోమేశ్ కుమార్ లతో పాటు రజత్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, ప్రాజెక్టు పనులను పర్యవేక్షించిన ఐఏఎస్ స్మితా సబర్వాల్ తదితరులను ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది.

## వచ్చే పదేళ్లలో మహిళలకు రూ.లక్ష కోట్ల మేర వడ్డీ లేని రుణాలిస్తాం



ఇయ్యాల్టి న్యూస్, వరంగల్, నవంబర్ 19: హనుమకొండలో ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. వరంగల్ ఒక్క పట్టణానికి 6 వేల కోట్ల పనులను మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వం ఇది అని, వరంగల్ పట్టణాన్ని మహా నగరాన్ని చేసే దిశగా ఈ ప్రభుత్వం అడుగులు వేస్తున్నామన్నారు. మహిళ వడ్డీ లేని రుణాలు ఇవ్వాలనే ఆలోచనలో అన్ని ఆ నాటి ఇందిరమ్మ ప్రభుత్వం లో తెచ్చినవే.. అలాంటి సంక్షేమ పథకాలను టి ఆర్ ఎస్ ప్రభుత్వం తీసేసిందని ఆయన మండిపడ్డారు. మహిళ సంఘాలకు రుణాలు ఇవ్వడమే కాదు వాటి తో వ్యాపారం చేసిన మహిళ సంఘాలను బలోపేతం చేసే ఆలోచనలు చేస్తోందని, మహిళ సంఘాలతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను పెట్టి ఆ విద్యుత్తును రాష్ట్ర ప్రభుత్వం కొని వారికి లాభాలు వచ్చే లా ఆలోచనలు చేసిన ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమని ఆయన అన్నారు. ఇది మహిళ ప్రభుత్వం.. మేము ఇచ్చింది చూసుకోండి అని ఆయన అన్నారు. మేము ఇచ్చింది చూస్తే కొందరికి కళ్ళు తిరుగుతున్నాయన్నారు.

## మహిళా సంఘాల అడ్డగింతపై క్షమాపణలు చెప్పాలి



కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19: నిజనిర్ధారణకు లగచర్ల వెలుతున్న మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా డిమాండ్ చేశారు. లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తివేసి.. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని కోరారు. లగచర్లలో అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే కాదు..పట్టపగలు వెళ్లిన మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా ? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోందని, వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోందని నిలదీశారు. సీఎం సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి ? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..?లేక లగచర్ల.. చైనా బార్డర్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా అని మండిపడ్డారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్ నెట్ సేవలు నిలిపివేశారని, కొడంగల్ కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటు చేశారన్నారు. మీరెంత దాచే ప్రయత్నం చేసినా.. నిజం దాగదని, ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరిందని, దేశ రాజధానిలో మీ అరాచక పర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్టు ఒప్పుకున్నట్టే లెక్కేనని చురకలంటించారు.

హైదరాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్ నగర్, జనరల్

ఈ-పేపర్ తెలుగు డైలీ

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/



# పెరుగుతున్న చలి తీవ్రత.. పడిపోతున్న కనిష్ట ఉష్ణోగ్రతలు..



ఇయ్యాల్టి న్యూస్, వెదర్, నవంబర్ 19: రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతుంది. జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో చలి పెరుగుతుంది. కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. కొమురం భీం జిల్లా సిర్పూర్ లో 10.5 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా పొచ్చెరలో 11.8 డిగ్రీలుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నిర్మల్ జిల్లా కుంటాలలో 12.6 డిగ్రీలు కాగా.. ఇక మంచిర్యాల జిల్లా ర్యాలీ లో 13.1 గా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయింది. మిగతా జిల్లాల్లోనూ చలిగాలులు వీస్తున్నాయి. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మూడు రోజులుగా రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల్లో చలి గాలుల తీవ్రత పెరిగింది.

రంగారెడ్డి జిల్లా చౌదరిగూడెంలో 12.2 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, షాబాద్‌లో 12.6 డిగ్రీలు, మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లిలో 13.8 డిగ్రీలు, కుత్బుల్లాపూర్, సమీర్‌పేటలో 14.4 డిగ్రీలు, అత్యల్పంగా 12.2 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మన్నెగూడలో 12.2, వికార్‌బాద్‌లో 12.7 డిగ్రీల ఉష్ణోగ్రత అత్యల్పంగా నమోదైంది. ఇక రాజధాని నగరం హైదరాబాద్‌లోనూ చలి తీవ్రత పెరుగుతోంది. శివారు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. పలు ప్రాంతాల్లో 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలి తీవ్రత పెరగడంతో మార్నింగ్ వాకింగ్ చేసే వారి సంఖ్య తగ్గుతోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.




## శబరిమల భక్తులకు గుడ్ న్యూస్,
# మరో 26 ప్రత్యేక రైళ్లు ఇవే

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19: శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. ఏపీ, తెలంగాణలో వేర్వేరు చోట్ల నుంచి శబరిమలకు మొత్తం 26 అదనపు రైలు సర్వీసులను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. శబరిమల అయ్యప్ప ఆలయానికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చినట్లు దక్షిణ మధ్య రైల్వే మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది.

## పోలవరం ఏపీకి జీవనాడి..
# ఏపీ అసెంబ్లీలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, నవంబర్ 19: పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి, వెన్నెముక లాంటిదని.. అది పూర్తయితే ఏపీ కరవుకు చెక్ పెట్టినట్లేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీ వేదికగా ఉన్నారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై మంగళవారం చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. అమరావతి, పోలవరం ఏపీకి రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు. మన రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ పోలవరం అని పేర్కొన్నారు. నీటి వాడుకలో మార్పులు చేస్తే పర్యావరణంలో కూడా మార్పులు వస్తాయన్నారు. తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఎక్కువగా ఫ్లోరైడ్ పరిస్థితులు చూస్తున్నామన్నారు. రూ.55వేల కోట్లకు పోలవరం నిర్మాణ వ్యయం చేరిందన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం 7 మండలాలు ఏపీకి ఇవ్వాలని కోరానని.. కృష్ణా డెల్టాకు గోదావరిని తీసుకొచ్చి రెండు నదుల అనుసంధానం చేశామన్నారు. పంటకు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వాలని అప్పటి టీడీపీ ప్రభుత్వంలో నిర్ణయించామని తెలిపారు. కియా మోటార్ మొదటి యూనిట్ ప్రారంభించామని వెల్లడించారు. ఒక్కరోజులో 32215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పని పూర్తి చేశామన్నారు.

## దారుణం...
# యువతిపై నలుగురు గ్యాంగ్ రేప్..ప్రైవేట్ వీడియోలు తీసి..?



ఇయ్యాల్టి న్యూస్, ఏపీ, నవంబర్ 19: ఏపీ విశాఖపట్నంలో ప్రియురాలి పట్ల ప్రియుడే నయవంచకుడిగా మారాడు. యువతితో చనువుగా ఉన్న సమయంలో వీడియో తీసి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఆపై.. తన ముగ్గురు ఫ్రెండ్స్‌కు కూడా వీడియోలు షేర్ చేశాడు.. ఆ తర్వాత నలుగురూ ఆమెతో నీచంగా వ్యవహరించారు. యువతిని బెదిరిస్తూ ఒక్కొక్కరు ఒక్కో సమయంలో ఆమెపై అత్యాచారానికి పాల్పడడం కలకలం రేపింది. చివరికి.. ప్రేమించి.. పెళ్లి చేసుకుందామని చెప్పినోడు కూడా ఆ వీడియోతో బెదిరింపులకు దిగడంతో తీవ్ర వేదనకు గురైంది. మానసికంగా కుంగిపోయింది. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. కానీ.. కూతురి ఆత్మహత్యాప్రయత్నాన్ని అడ్డుకున్న తండ్రి.. ఆమె వేదన వెనకున్న కారణాలపై ఆరా తీశాడు. దాంతో.. జరిగిందంతా చెప్పి కన్నీరుమున్నీరుగా విలపించింది బాధితురాలు.అయితే.. ఇలాంటి పరిస్థితులు.. ఇలాంటి అన్యాయం మరొకరికి జరగకూడదనే ఆలోచనతో విశాఖ పోలీసులను ఆశ్రయించారు బాధితురాలి కుటుంబసభ్యులు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల్లో ముగ్గురు యువతి క్లాస్‌మేట్స్ ఉన్నారు.. అయితే.. పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. యువతితో నేరస్థులు నలుగురు దారుణంగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది.. బాధిత యువతి న్యాయ విద్యను అభ్యసిస్తోంది..కాగా.. ఈ ఘటన ఏపీలో సంచలనంగా మారింది.. నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# హాట్ టచ్చింగ్ సీన్... తండ్రిని ఆరేండ్ల తర్వాత చూసి భావోద్వేగానికి గురైన కూతుళ్లు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19: ఆస్తుల కోసం కన్న తల్లిదండ్రులనే కాటికి పంపుతున్న నేటి సమాజంలో.. తాజాగా ఓ ఘటన అందరిని కంటతడి పెట్టించింది. ఆరేళ్ల తర్వాత తండ్రిని అనాథాశ్రమంలో చూసిన ఇద్దరు కూతుళ్లు భావోద్వేగానికి గురయ్యారు. ఈ ఘటన హైదరాబాద్ లోని మాతృదేవోభవ అనాథాశ్రమంలో జరిగింది. హైదరాబాద్ లోని మాతృదేవోభవ అనాథాశ్రమంలో ఎందరో అనాథలకు అశ్రయం ఇస్తుంది. సుమారు 130 మందిని అనాథనలు ఇందులో ఉంటున్నారు. అయితే ఆరు సంత్సరాల క్రితం మతిస్థిమితం కోల్పోయి జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న బాలయ్య అనే వ్యక్తిని మాతృదేవోభవ అనాథ ఆశ్రమం నిర్వాహకులు ఆశ్రయం కల్పించారు. అప్పటి నుంచి బాలయ్య అక్కడే ఉంటున్నాడు. అయితే గతనెల మాతృదేవోభవ అనాథాశ్రమానికి వచ్చి తన తండ్రి తప్పిపోయాడని, మతి స్థిమితం లేదని, తండ్రికోసం గాలిస్తున్నట్లు బాలయ్య కూతురు దివ్య తెలిపింది. అయితే తాజాగా బాలయ్య కూతుర్లు ఇద్దరు మాతృదేవోభవ అనాథాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. మతిస్థిమితం కోల్పోయి ఆరేళ్లుగా అక్కడే ఉంటున్న తండ్రిని చూసి కూతుళ్లు గుర్తుపట్టారు. 130 మందిలో తండ్రిని చూసిన ఇద్దరు కూతుళ్లు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. నాన్న అంటూ దగ్గరకు వెళ్లారు. అయితే బాలయ్య వాళ్లను చూసి భయాందోళన చెందాడు. ఆశ్రమంలో ఉన్న వ్యక్తి భయపడాల్సిన అవసరం లేదు.. వీళ్లు నీ కూతుళ్లే అనడంతో.. కాసేపు కూతుళ్లు, మనవళ్లతో బాలయ్య ఆనందంగా గడిపాడు. బాలయ్యను ఇంటికి తీసుకుని వెళతామని చెప్పడంతో ఆశ్రమ నిర్వాహకులు పలు కండిషన్స్ పెట్టి బాలయ్యను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటన చూసి వారందరూ.. ఇలాంటి కూతుళ్లు ఉంటే చాలు ఆ తండ్రి జీవితం ధన్యమే అంటూ కామెంట్లు చేస్తున్నారు.





# కాంగ్రెస్ సంబురాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు.. రేవంత్ పై ఈటల ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19: కాంగ్రెస్ పార్టీ సంబురాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు అని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని మెజార్టీ ప్రజలు చెబుతున్నారని ఈటల తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో ఇచ్చిన హామీల చర్చపై రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నాను. నీ హామీల అమలుపై చర్చకు మోదీ ఎందుకు..? ఇక్కడ మేము ఉన్నాం. రేవంత్ ఎక్కడ చర్చకు రావాలో చెప్పు మేము సిద్దంగా ఉన్నాం. నీ ఆరు గ్యారంటీలే కాదు 420 హామీలపై చర్చిద్దాం అని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఫార్మా సిటీ రద్దు చేసి.. రైతులకు తిరిగి భూమి ఇస్తామని చెప్పారు. ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తోంది. అక్రమంగా రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. కొడంగల్‌లో రైతులు భూమి ఇవ్వలేమని కాళ్ళు మొక్కినా బెదిరించి సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. స్వయంగా కలెక్టర్ నాపై దాడి జరగలేదని చెప్పారు. లగచర్ల చుట్టూ పక్కల గ్రామాలకు మాత్రమే సమస్య కాదు.. ప్రతీ రైతు రేపటి రోజున మాకు సమస్య వస్తుందని భయపడుతున్నారని ఈటల రాజేందర్ తెలిపారు. 29

# రోడ్డుపై నమాజ్ చేస్తే, హనుమాన్ చాలీసా.. రాజా సింగ్ సంచలనం..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19: బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ సంచలన ట్వీట్ చేశారు. రోడ్లపై నమాజ్ చేయడాని ప్రజల్ని అనుమతించొద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌ని కోరారు. రోడ్లపై నమాజ్ చేయడానికి ప్రజల్ని అనుమతిస్తే, అది హనుమాన్ చాలీసా చదివేంచేలా ప్రోత్సహిస్తుందని వార్నింగ్ ఇచ్చారు. మన వీధుల్లో ప్రజల దైనందిత జీవితానికి అంతరాయం కలిగించే, మతపరమైన ఆచార స్థలాలుగా మార్చడానికి మేము అనుమతించమని సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు.ఇలాంటి చర్యలు ఇది సాధారణ ప్రజలకు అనవసరమైన ఆటంకాలను, అవాంతరాలను మాత్రమే సృష్టిస్తుందని చెప్పారు. ఏ సమూహం కూడా ఇతరులకు అసౌకర్యం కలిగించకుండా, రోడ్లు అందరికీ స్పష్టంగా, శాంతియుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసుల్ని కోరారు. గతంలో పలు రాష్ట్రాల్లో రోడ్లపై నమాజ్ చేయడం వివాదాలకు దారి తీసింది. దీనికి ప్రతిచర్యగా మరో వర్గం రోడ్లపైకి వచ్చి హనుమాన్ చాలీసాను పఠించారు.

# కోర్టులో ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి ఊరట..జైలులో స్పెషల్ బ్యారక్




ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19: లగచర్ల ఘటనలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పట్నం నరేందర్ రెడ్డిని వికారాబాద్ జిల్లా పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వాకింగ్‌కు వెళ్లిన ఆయనను ఫిల్మ్‌నగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి వికారాబాద్‌లోని పోలీస్ స్టేషన్‌కు, తర్వాత జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించారు. పరిగి డీఎస్పీ కరుణాకర్ రెడ్డి, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి తదితరులు దాదాపు నాలుగు గంటలపాటు విచారించారు. ఆ తరువాత నరేందర్ రెడ్డిని పరిగి పోలీస్ స్టేషన్, అక్కడి నుంచి కొడంగల్ ప్రభుత్వ దవాఖానాకు తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి.. రిమాండ్ రిపోర్టులో నరేందర్ రెడ్డిని ఏ1గా చేర్చారు. ఏ2గా సురేశ్ పేరును చేర్చారు. పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్ తరువాత హైకోర్టులో హౌజ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. చర్లపల్లి జైలులో తనకు ప్రత్యేక బారక్ కేటాయించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కావడం వల్ల స్పెషల్ బ్యారక్‌లో ఉంచాలని న్యాయవాది కోరారు. ఆ సమయంలో హైకోర్టుకు సెలవు ఉండడంతో ఈ అభ్యర్థనను హైకోర్టు రిజిస్ట్రీ తిరస్కరించింది. తాజాగా.. పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. దీంతో హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తోటి ఖైదీలతో కాకుండా నరేందర్ రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని సూచించింది. ఈ మేరకు పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ఆయనకు ఇంటి భోజనం కూడా అనుమతించాలని తెలిపింది.

# ఇందిరా గాంధీ పై నెగెటివ్ గా సినిమాలు.. భట్టి విక్రమార్క కౌంటర్..



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19: ఇందిరా గాంధీ పై నెగెటివ్ గా సినిమాలు తీసే వారికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. ప్రపంచ స్థాయిలో భారత్ నిలబడడంలో ఇంధిరా గాంధీ పాత్ర కీలకం అన్నారు. దేశ సమగ్రత కోసం ఇందిరా గాంధీ ప్రాణాలు విడిచిందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత రవాణా కోసం నెలకు 400 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ రుణాలు ఇవ్వబోతున్నామన్నారు. ఇందిరా గాంధీ పై నెగెటివ్ గా సినిమాలు తీసే వారికి బట్టి విక్రమార్క గట్టి కౌంటర్ ఇచ్చారు. దేశ సమగ్రతపై అవగాహన లేని వారు, గతం గురించి తెలియని వారు ఇందిరా గాంధీ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. గతం గురించి తెలిసిన వారు ఇందిరా గాంధీకి చేతులు ఎత్తి నమస్కరిస్తారన్నారు. దేశ సమగ్రతను దెబ్బతీసేందుకు ఇందిరా గాంధీపై విమర్శలు చేస్తున్నారన్నారు. ఉద్దేశ్యపూర్వకంగా ఇందిరా గాంధీని నెగెటివ్ గా చూపిస్తున్నారని మండిపడ్డారు.

# సామాజిక కార్యకర్తల్ని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గం :హరీశ్ రావు



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, నవంబర్ 19: నిజనిర్ధారణ కోసం లగచర్లకు వెళ్లిన మహిళా జేఏసీ నేతలు, సామాజిక కార్యకర్తల్ని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. పీవోడబ్ల్యూ నాయకురాలు సంధ్య, ఇతర మహిళా సభ్యుల పట్ల ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎక్స్ వేదికగా తీవ్రంగా ఖండించారు. రేవంత్ రెడ్డి గారూ..! ఇదేనా మీరు చెప్పిన ఏడో హామీ అయిన ప్రజాస్వామ్యం.. కంచెలు, ఆంక్షలు, నిర్బంధాలు లేని పాలన అని ప్రశ్నించారు. నిర్బంధాలు లేకుండా మీ పాలనలో రోజు గడవడం లేదని ఎద్దేవా చేశారు. లగచర్ల గిరిజన బిడ్డలకు జరిగిన అన్యాయం వెలుగు చూడకుండా ఎంత మందిని అడ్డుకుంటరు? అక్రమ కేసులు పెడుతూ ఇంకెంత మంది నోళ్లు మూయిస్తరని? సూటిగా ప్రశ్నించారు. అధికారం ఉందని రేవంత్ రెడ్డి సాధారణ ప్రజలనే కాదు, జర్నలిస్టులు, మానవహక్కుల కార్యకర్తలను నిర్బంధాలకు గురిచేస్తున్నడు. నిర్బంధ, నిరంకుశ, రాక్షస పాలన కొనసాగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్టాక్ మార్కెట్లలో వరుస నష్టాలకు బ్రేక్


ఇయ్యాల్టి న్యూస్, బిజినెస్, నవంబర్ 19: గత కొన్ని రోజులుగా నష్టాలను చవిచూస్తున్న దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మళ్లీ గాడిలో పడ్డాయి. మంగళవారం మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 239 పాయింట్లు లాభపడి 77,578కి పెరిగింది. నిఫ్టీ 64 పాయింట్లు పెరిగి 23,518 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ టాప్ గెయినర్స్:

మహీంద్రా అండ్ మహీంద్రా (3.55%), టెక్ మహీంద్రా (2.28%), హెచ్డీఎఫ్సీ బ్యాంక్ (2.21%), సన్ ఫార్మా (1.60%), టాటా మోటార్స్ (1.47%). టాప్ లూజర్స్:రిలయన్స్ (-1.53%), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (-1.44%), టాటా స్టీల్ (-1.31%), బజాజ్ ఫిన్ సర్వ్ (-1.21%), మారుతి (-1.13%).




## ఏడేండ్ల క్రితం చనిపోయిన వ్యక్తి పై కేసు నమోదు...పోలీసుల అత్యుత్సాహం..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 19: ఓ ఎఫ్ఐఆర్ విషయంలో పోలీసులు అత్యుత్సాహం చూపించారు.. ఏకంగా మరణించిన వ్యక్తిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ విషయం తెలుసుకుని కుటుంబసభ్యులతో పాటు గ్రామస్తులు ఆశ్చర్యానికి గురయ్యారు. బతికి ఉన్న వారిపై కేసు నమోదు చేయకుండా చనిపోయినవారి పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఏడేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన వింత సంఘటన మెదక్ జిల్లా నర్సాపూర్‌లో జరిగింది. ఓ భూ వివాదంలో మరణించిన వ్యక్తి పేరు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు నర్సాపూర్ పోలీసులు. ఈ విషయం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.నర్సాపూర్ మండలం నారాయణపూర్ శివారులోని లచ్చిరాం తండాలోని 200 సర్వే నంబర్‌లో కొన్ని సంవత్సరాలుగా భూమివాదం కొనసాగుతుంది. భూ వివాదంలో ఐదుగురిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు నర్సాపూర్ పోలీసులు. కేసు నమోదైన వారిలో పాతులోత్ విఠల్ పెరు ఏ4 గా చేర్చారు. విఠల్ పేరు ఎఫ్ఐఆర్‌లో ఉండటం చూసి ఆయన




కుటుంబీకులు ఒక్కసారిగా ఆశ్చర్య పోయారు. అందుకు కారణం విఠల్ ఏడు సంవత్సరాల క్రితమే చనిపోయాడు. పోలీసులు కనీసం విచారణ చేయకుండనే ఏడేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తిపై కేసు పెట్టడం ఏంటని విఠల్ కుటుంబీకులు మండిపడుతున్నారు.భూవివాదంలో తమ ప్రత్యర్థికి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనేందుకు ఈ సంఘటన నిదర్శనం అంటున్నారు కుటుంబసభ్యులు. మృతుడి ఫోటో, డెత్ సర్టిఫికేట్‌ను చూపిస్తూ తమను పోలీసులు భూవివాదంలో భయాందోళనకు గురి చేస్తున్నారని వాపోయారు. కేసు పూర్తి దర్యాప్తు చేపట్టకుండానే ప్రత్యర్థులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ లబోదిబోమంటున్నారు విఠల్ కుటుంబీకులు, లచ్చిరాం తండావాసులు.

## భారత్‌లో పుతిన్ పర్యటన.. త్వరలో షెడ్యూల్ ఖరారు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 19: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ త్వరలో భారత్ సందర్శిస్తారని క్రెమ్లిన్ మంగళవారం తెలిపింది. మాస్కో-న్యూఢిల్లీలు షెడ్యూల్ ఖరారు చేసేందుకు పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పుతిన్ తన పర్యటనలో ప్రధాని నరేంద్రమోడీని కలవనున్నారు. అక్టోబర్ చివరలో బ్రిక్స్ సదస్సులో ఇరువురు నేతలు కలిశారు. ఈ పర్యటన సందర్భంగా పుతిన్‌ని భారత్‌లో పర్యటించాల్సిందిగా ప్రధాని మోదీ ఆహ్వానం పంపారు. రష్యా-ఉక్రెయిన్ సమస్యని ప్రస్తావిస్తూ.. శాంతియుత పరిష్కారాన్ని భారత్ విశ్వసిస్తుందని మోడీ పుతిన్‌కి తెలియజేశారు. “రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో తాము అన్ని వర్గాలతో టచ్‌లో ఉన్నాము. అన్ని వివాదాలను చర్చలతో పరిష్కరించుకోవాలనేది మా వైఖరి. వివాదానికి శాంతియుత పరిష్కారాలను మేము విశ్వసిస్తున్నాము. శాంతిని నెలకొల్పడానికి భారత్



ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుంది” అని ప్రధాని మోదీ అన్నారు.

## జీ20 సదస్సులో ఫోటో షూట్.. కనిపించని బైడెన్, ట్రూడో, మెలోనీ..!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 19: బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో జీ20 సదస్సు జరుగుతుంది. ఈ నేపథ్యంలోనే అక్కడ ఓ ఆసక్తికరమైన ఘటన జరిగింది. ఈ సమ్మిట్ తర్వాత సంప్రదాయంగా ప్రపంచ దేశాధినేతలు దిగే ఫోటోలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీలు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. అయితే, ఫోటో దిగే సమయంలో బైడెన్, ట్రూడోలు ద్వైపాక్షిక అంశాలపై చర్చ జరుపుతున్నట్లు సమాచారం. అయితే, సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్ల నాయకులంతా రాక ముందే పలువురు దేశాధినేతలు ఫోటో దిగేశారని అమెరికాకు చెందిన ఓ అధికారి చెప్పుకొచ్చారు. చి వరకు జో బైడెన్, జస్టిన్ ట్రూడో, జార్జియా మెలోనీలు ప్రత్యేకంగా ఫోటో దిగారు. ఇక, యూఎస్ అధ్యక్షుడిగా జో బైడెన్‌కు చివరి జీ20 స మ్మిట్ అయినందున ఆయన ఫోటోలో క ని పించకపోవడం ప్రస్తుతం చర్చ కొనసాగుతుంది. మరోవైపు ఈ శిఖరాగ్ర సమావేశానికి రష్యా అ ధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సైతం గైర్హాజరు అయ్యారు.

## పెళ్లింట విషాదం.. హల్దీవేడుకలో డ్యాన్స్ చేసిన వరుడు.. అంతలోనే కుప్పకూలిపోయాడు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 19: అందరూ పెళ్లి ఊరేగింపుకు సిద్ధమయ్యారు. బంధువులు వచ్చారు. వివాహం సోమవారం. కాగా, దానికి ఒక రోజు ముందు ఆదివారం శివమ్ తన కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా డ్యాన్స్ చేశాడు. ఆట పాటలతో అలిసిపోయిన అతడు.. హల్దీ వేడుకలో వెళ్ళి కూర్చున్నాడు.పెళ్లింట విషాదం.. హల్దీవేడుకలో డ్యాన్స్ చేసిన వరుడు.. అంతలోనే కుప్పకూలిపోయాడు..ఆకస్మిక మరణాల కేసులు ఒకదాని తర్వాత ఒకటి వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఘటన మరొకటి చోటుచేసుకుంది. పెళ్లికి మరికొద్ది క్షణాల ముందు వరుడు గుండెపోటుతో మృతి చెందాడన్న వార్త ఇరు కుటుంబాల్లో తీవ్ర కలకలం రేపింది. వరుడి మృతితో రెండు కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. వివాహం ఉత్సవంతో వధూవరులు ఇద్దరి ఇళ్లలో సందడి వాతావరణం కాస్త ఒక్కసారిగా దుఃఖ సాగరంగా మారింది. పెళ్లి పాటలు, డీజేలు మోగుతున్న ఆ ఇంట్లో జనం అరుపులు, ఆర్తనాదాలు వినిపించడం మొదలుపెట్టాయి. ఈ విషాద సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో వెలుగు చూసింది. పూర్తి వివరాల్లోకి వెళితే..హత్రాస్‌లోని భోజ్‌పూర్



గ్రామానికి చెందిన 22 ఏళ్ల శివం ఒక స్కూల్‌లో కంప్యూటర్ కోర్స్ చెబుతున్నాడు. ఆగ్రా నివాసి మోహినితో శివమ్ వివాహం నిశ్చయమైంది. అందరూ పెళ్లి ఊరేగింపుకు సిద్ధమయ్యారు. బంధువులు వచ్చారు. వివాహం సోమవారం. కాగా, దానికి ఒక రోజు ముందు ఆదివారం శివమ్ తన కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా డ్యాన్స్ చేశాడు. ఆట పాటలతో అలిసిపోయిన అతడు.. హల్దీ వేడుకలో వెళ్ళి కూర్చున్నాడు. ఈ క్రమంలోనే అతడు ఉన్నట్టుండి స్పృహ కోల్పోయి నేలపై పడిపోయాడు. కుటుంబీకులు వెంటనే అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ, ఫలితం లేకపోయింది. అతన్ని పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆ యువకుడు చనిపోయినట్లు నిర్ధారించారు.ఆసుపత్రిలో శివం చనిపోయాడని చెప్పడంతో తల్లిదండ్రులు, బంధువులు నమ్మలేకపోయారు. కుటుంబీకులు అతడిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ కూడా శివం మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిసింది.అప్పటికే శివమ్ తండ్రి చనిపోయాడు. పెళ్లి నిశ్చయమైనా తరువాత పెళ్లికి ముందే శివమ్ మృతి చెందడంతో ఆ ఇంట్లో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ విషయం తెలిసిన ప్రతి ఒక్కరూ షాక్‌లో ఉండిపోయారు. ఆ ఇప్పుడు కుటుంబంలో ఇప్పుడు తల్లి, ఇద్దరు తమ్ముళ్లు మిగిలారు.

## ఈ నెల 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు.. 24న ఆల్ పార్టీ మీటింగ్


ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, నవంబర్ 19: ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానించింది. నవంబర్ 24న ఆల్ పార్టీ మీటింగ్ ను ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ భేటీ జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఈరోజు (మంగళవారం) తెలిపారు. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు సెంట్రల్ సర్కార్ మీటింగ్ కు ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై పార్లమెంట్ సెషన్స్ లో చర్చించే ఛాన్స్ ఉంది. ఇక, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహిస్తామని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే తెలిపింది. అలాగే, రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తైన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26వ తేదీన ప్రత్యేక వేడుకలు ఏర్పాటు



చేయనున్నట్లు పేర్కొన్నారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగం అమలులోకి వచ్చింది. కాగా ఇప్పటి వరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహిస్తుండేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26వ తేదీని మోడీ సర్కార్ రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తుంది.

## బాప్‌రే....బిచ్చగాడే.. కానీ.. 20వేల మందికి మస్త్ దావత్... ఖర్చు తెలిస్తే షాకే...!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 19: పాకిస్థాన్ నుంచి ఓ వింత వార్త వెలుగులోకి వచ్చింది. పెద్ద పెద్ద కోటీశ్వరులు, ధనవంతులు కూడా నోరెళ్ల బెట్టేలా ఓ బిచ్చగాడు చేసిన దావత్ ఏర్పాట్లు ఇంటర్‌నెట్‌ని సైతం ఊపేసింది. బిచ్చమెత్తుకూ జీవించే ఓ వ్యక్తి సుమారు 20,000 మందికి భారీ విందు భోజనాలు పెట్టించాడు. దీని కోసం ఏకంగా రూ.1.25 కోట్లు ఖర్చు చేసినట్టుగా తెలిసింది. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి చక్కర్లు కొడుతున్నాయి.. ఇది చూసి ఆ ప్రాంతంలోని సామాన్య ప్రజలతోపాటు కోటీశ్వరులు, నెటిజన్లు సైతం షాక్ అయ్యారు. అసలు విషయంలోకి వెళితే%ూ%పాకిస్థాన్‌లోని గుజ్రాన్‌వాలాలో ఈ సంఘటన జరిగింది. ఒక బిచ్చగాడి నానమ్మ ఇటీవల మరణించింది. దీంతో 40వ రోజు



స్మారకం సందర్భంగా అతడి కుటుంబం భారీ విందు ఏర్పాటు చేసింది. స్థానికులను, తెలిసినవారిని భోజనాలకు ఆహ్వానించింది. పాకిస్థాన్‌లోని పంజాబ్ నలుమూలల నుంచి సుమారు 20,000 మంది వరకు ఈ విందుకు హాజరయ్యారు. సిరి పాయె, ముర్బ్బా వంటి సాంప్రదాయ వంటకాలతోపాటు వివిధ మాంసాహార వంటకాలను వడ్డించారు. ఈ విందు కోసం సుమారు 250 మేకలు కొనుగోలు చేసినట్టుగా తెలిసింది. ఇకపోతే, విందు వచ్చే అతిథులను తరలించేందుకు సుమారు 2,000లకు పైగా వాహనాలు కూడా ఏర్పాటు చేశారు. గుజ్రాన్‌వాలాలోని రహ్వాలి రైల్వే స్టేషన్ సమీపంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కాగా, ఇదంతా చూసిన ప్రతి ఒక్కరూ ఆశ్చర్యంతో ముక్కున వేలేసుకుంటున్నారు. ఓ బిచ్చగాడు ఇంత భారీ ఎత్తున విందు కార్యక్రమం ఏర్పాటు చేయటం పట్ల ప్రజలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. ఈ విందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆహారం తిన్న తర్వాత, అతిథులు ఈ కుటుంబాన్ని చాలా ప్రశంసించారు. ఆ బిచ్చగాడు ఎంత ధనవంతుడో విందు కోసమే ఇంత డబ్బు ఖర్చు పెట్టాడని సోషల్ మీడియాలో జనాలు అంటున్నారు.

## మరోసారి ట్రెండింగ్?లోకి మెలోడీ మూమెంట్..


ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 19: బ్రెజిల్‌లోని రియో డి జనిరోలో జరుగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో పలు దేశాధినేతలతో భారత ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అవుతున్నారు. ఈ సందర్భంగా ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీతో మోదీ సమావేశం అయ్యారు. ఇరు దేశాల మధ్య రక్షణ, భద్రత, వాణిజ్యం, సాంకేతిక అంశాల్లో సహకారం గురించి చర్చించామని భారత ప్రధాని తెలిపారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ పోస్టును పెట్టారు. ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు మెరుగైన ప్రపంచానికి దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను అంటూ రాసుకొచ్చారు. భారత్, ఇటలీ ప్రధానులు మోడీ, జార్జియా మెలోనీ మధ్య స్నేహం కూడా కొనసాగుతుంది. అది వారు దిగే ఫోటోల్లో కనపడుతుంది. ఇక, మెలోడీ (మెలోనీ+మోడీ) పేరిట ఆ పిక్చర్స్ పలుమార్లు సోషల్ మీడియాలో ట్రెండ్ అయ్యాయి. తాజాగా జీ20 వేదికగా ఈ




మెలోడీ మూమెంట్ మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది.అయితే, జీ20 సదస్సులో పాల్గొన్న పరాగ్వే అధ్యక్షుడు శాంటియాగో పెనా స్వల్ప అస్వస్థతకు గురి కావడంతో చికిత్స నిమిత్తం వెంటనే ఆయన్ను హస్పటల్ కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని పరాగ్వే ప్రథమ మహిళ లెటీసియా ఒకాంపోస్ వెల్లడించారు. వైద్య పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందని చెప్పుకొచ్చారు.

### నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20 శాటిలైట్...
## వాణిజ్యపరంగా ఇస్రో, స్పేస్ఎక్స్ మధ్య తొలి ప్రయోగం..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, నవంబర్ 19: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో రూపొందించిన అత్యంత అధునాతన సమాచార శాటిలైట్ జీశాట్-20 (జీశాట్-%చీ%2) నింగిలోకి దూసుకుపోయింది. స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ఈ జీశాట్-20ను నింగిలోకి మోసుకుపోయింది. అమెరికాలోని ఫ్లోరిడా కేప్ కెనావెరల్ వేదికగా ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. సుమారు 34 నిమిషాల పాటు ప్రయాణించిన తర్వాత ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశ పెట్టారు. కాగా, 4700 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని మన రాకెట్‌లు తీసుకెళ్లేందుకు సాధ్యపడలేదు.. దీంతో స్పేస్ ఎక్స్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. జీశాట్-20 శాటిలైట్ 14 ఏళ్ల పాటు సేవలు అందించనుంది. వాణిజ్య పరంగా ఇస్రో, స్పేస్ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం అని చెప్పాలి. భారత్‌లోని మారుమూల ప్రాంతాలు, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ లాంటి ద్వీపాల్లోనూ ఇంటర్నెట్ సేవలను అందించడమే ఈ ఉపగ్రహం యొక్క ప్రధాన లక్ష్యం. అంతేకాకుండా అడ్వాన్స్‌డ్ బ్యాండ్ ఫ్రీక్వెన్సీ లక్ష్యంగా ఇస్రో దీన్ని తయారు చేసింది. జీశాట్-ఎన్2 శాటిలైట్ ద్వారా విమానాల్లో వై-ఫై సేవలు మరింత విస్తృతం కాబోతున్నాయి




ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/
బుధవారం 20 నవంబర్ 2024


చూసి మురవ్వాలే

## గేమ్ ఛేంజర్ కోసం రాబోతున్న డిప్యూటీ సీఎం? ఏపీలో ప్రీరిలీజ్ ఈవెంట్?



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 19: గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ పై అభిమానుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. కాగా.. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేశాయి. కియారా అద్వానీ కథానాయిక. అంజలి, నవీన్ చంద్ర, శ్రీకాంత్, సూర్య కీలక పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇదిలా ఉంటే.. ఈ చిత్ర ప్రీరిలీజ్ ఈవెంట్‌కు సంబంధించిన ఓ వార్త ప్రస్తుతం హల్ చల్ చేస్తోంది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహించాలని చిత్ర బృందం భావిస్తోన్నట్లు టాక్. ఈ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌ను హాజరు అయ్యే అవకాశాలు ఉన్నట్లు పలు రూమర్స్ వస్తున్నాయి. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను జనవరి మొదటి వారంలో కాకినాడ లేదా రాజమండ్రిలో నిర్వహించనున్నారని అంటున్నారు...



### అందాల
### గేట్లు ఎత్తేసి... మైండ్ బ్లోయింగ్ స్టిల్స్ తో చిట్టీ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 19: టాలీవుడ్ హాట్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. జాతి రత్నాలు మూవీతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన టాలీవుడ్ హాట్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా హాట్ ఫోటోలు ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతున్నది. ట్రెండ్ అవుతున్న అందాల భామ ఫోటోలపై మీరు ఓ లుక్కేయండి



### చీర కట్టులో మెరిపిస్తూ...శ్రీలీల హాట్ పోజులు..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 19: హీరోయిన్ శ్రీలీల తాజాగా ఇలా మెరిసే చీరలో హాట్ ఫోజులతో ఫోటోలు షేర్ చేసి తన అందంతో అలరిస్తుంది.




### బీచ్ లో ఎంజాయ్ చేస్తూ... దేవియాని హాట్ హాట్ గా

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 19: షైతాన్, సేవ్ ది టైగర్స్ వంటి రొమాంటిక్ చిత్రాలలో ప్రత్యేకంగా గుర్తింపు పొందిన నటి దేవియాని శర్మ వెకేషన్ లో భాగంగా ఓ బీచ్ లో ఎంజాయ్ చేస్తూ ఆ హాట్ హాట్ ఫోటోలను అభిమానులతో పంచుకుంది.. అవి చూసిన నెటిజన్లు వావ్ అంటున్నారు.

## పోలీసుల విచారణకు డుమ్మా ...చివరి నిమిషంలో విచారణకు రాలేనంటూ ఆర్జీవీ మెసేజ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 19: ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ పోలీసుల విచారణకు డుమ్మా కొట్టారు. మంగళవారం ఆయన ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరుకావాల్సి ఉంది. అయితే, ఉదయం పది గంటల ప్రాంతంలో తాను విచారణకు రాలేనంటూ ఆర్జీవీ పోలీసులకు మెసేజ్ అందించారు. ఈమేరకు వాట్సాప్ లో ఆయన మెసేజ్ చేసినట్లు తెలుస్తోంది. తనపై నమోదైన కేసులో విచారణకు పోలీసులకు సహకరిస్తానని ఆర్జీవీ చెప్పారు. అయితే, తన వ్యక్తిగత పనుల కోసం నాలుగు రోజుల సమయం కావాలని కోరారు. ఆ తర్వాత తప్పకుండా విచారణకు వస్తానని ఆర్జీవీ తన మెసేజ్ లో పేర్కొన్నట్లు అధికార వర్గాల సమాచారం. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులకు సంబంధించి ఆర్జీవీపై ఏపీ పోలీసులు ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి విచారణకు రమ్మంటూ నోటీసులు కూడా జారీ చేశారు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఆర్జీవీని విచారించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేశారు. అయితే, వ్యక్తిగత పనులు ఉండడంతో విచారణకు హాజరుకాలేక పోతున్నానంటూ ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆర్జీవీ పోలీసులకు సమాచారం అందించారు.





## 'అలాంటివాడే అసలైన పురుషుడు'.. మెన్స్ డే సందర్భంగా మహేష్ స్పెషల్ పోస్ట్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 19: టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గుంటూరు కారం సినిమాతో మంచి సక్సెస్ సాధించిన మహేష్ బాబు ప్రస్తుతం టాలీవుడ్ దర్శక ధీరుడు రాజమౌళితో సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమాకి సంబందించిన ప్రీ ప్రొడక్షన్ పనులు సైతం స్టార్ట్ చేసారు. రాజమౌళి కూడా ఈ సినిమా షూటింగ్ లొకేషన్ ల కోసం తిరిగారు. మహేష్ బాబు కేవలం సినిమాలే కాకుండా సోషల్ మీడియాలో సైతం యాక్టీవ్ గా ఉంటారన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా తన సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ షేర్ చేశారు. నేడు పురుషుల దినోత్సవం సందర్భంగా మహేష్ బాబు ఈ పోస్ట్ షేర్ చేశారు. ఇక తను మార్డ్ లో భాగమవుతున్నట్టు తెలుపుతూ.. "మనిషి పట్ల గౌరవం, సానుభూతి ఓ మనిషికి ఉండాల్సిన నిజమైన లక్షణం. ప్రతిఒక్కరు సమానత్వం కోసం నిలబడండి. చేసే ప్రతి పనిలోనూ దయని చూసేవాడే అసలైన పురుషుడు" అంటూ తన పోస్ట్ లో పేర్కొన్నారు. నేడు అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా మహేష్ చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుంది.



### ఏం వయ్యారం రా బాబు.. లంగావోణిలో కవ్విస్తూ హమీదా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, నవంబర్ 19: బిగ్ బాస్ రియాల్టీ షో ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది హమీద. ఈ షోలో తన ఆట తీరు, ప్రవర్తనతో చాలా పాపులర్ అయ్యింది. కానీ తక్కువ సమయంలోనే ఈ షో నుంచి బయటకు వచ్చింది. ఆ తర్వాత నెట్టింట చాలా యాక్టివ్ అయ్యింది..తాజాగా లంగా వోణిలో కవ్విస్తూ ఫోటోలు షేర్ చేసింది.

PUBLISHED AND PRINTED BUY K.RAKESH. ON BEHALF OF RRR MEDIA ..Editor : **RR RATHNA**, Address.Patel Nagar Chowrastha, Amberpet, Hyderabad,Telangana - 500013.
RNI NO. T/TG/2024/ 1093 ..Mobile No : 7013794396, 9949152838 ,Website : www.eyyaltynews.comEMAIL ..ramannews9@gmail.com.